GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 208 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 19-01-2025 | పేజీలు : 3

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.

వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX

టి-మీడియా

సామాజికం ... ప్రజల పక్షం...

Spot Speed NEWS

epaper,www.tmedia.net.in YouTube facebook

## సెమీ కండక్టర్ పరిశ్రమలో
# కీలక పెట్టుబడులు

- తెలంగాణ రాష్ట్రం మరో ముందడుగు
- పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం



**టీ మీడియా ,జనవరి 18,హైదరాబాద్ బ్యూరో :**

సెమీ కండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ రాష్ట్రం మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూలమైన విధానాలు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆకర్షించాయి. సింగపూర్ భాగస్వామ్యం తెలంగాణ రాష్ట్రంలో కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి దోహద పడనుంది. మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీ కండక్టర్ పరిశ్రమ అసోసియేషన్‌తో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చుహ తదితర ప్రతినిధులతో రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు : తెలంగాణలో సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను మంత్రి తెలియజేశారు. సెమీ కండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకు రావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు సహకరిస్తాయని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది చివర్లో హైదరాబాద్‌కు ఏఎస్ఐఏ : హైదరాబాద్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో సింగపూర్ భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

ప్రపంచ వ్యాప్తంగా సెమీ కండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఏఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించడంతో పాటు సెమీ కండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి కనపరిచారు. ఈ ఏడాది చివర్లో తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతుందని ఏఎస్ఐఏ వెల్లడించింది.

## ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజ నిర్మాణం
# భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుంది

- ఎన్టీఆర్ వర్ధంతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు





**టీ మీడియా ,జనవరి 18,మైదుకూరు:**

తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగువర్గాల ధైర్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజాన్ని సాధిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా మైదుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.

### రాజకీయాలకు కొత్త నిర్వచనం

రాజకీయాలకు కొత్త నిర్వచనం తెచ్చింది ఎన్టీఆరే. రాజకీయం అంటే పెత్తందారీ విధానం కాదు.. పేదల జీవితాలను మార్చి చూపడమని ఆయన ఆచరణలో చూపించారు. కేవలం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమైంది. ఒకప్పుడు మనల్ని మదరాసీ అనేవారు. ఢిల్లీని గడగడలాడించి, తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్. సంక్షేమానికి కొత్త అర్థం చెప్పారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. దేశ చరిత్రల్లో రాజకీయాలకు కొత్తరూపు ఇచ్చారు. ఇవాళ దేశమంతా ఆహార భద్రత గురించి మాట్లాడుతున్నారు కానీ ఆనాడే పేదలకు రూ. 2కే కేజీ బియ్యం ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. పేదలకు రూ. 35 పింఛను ప్రవేశపెట్టారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నేడు రూ. 4 వేలు పింఛను ఇస్తున్నాము. పేదలకు పక్కా ఇళ్లకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. రాజకీయాల్లోకి చదువుకున్న వారిని తీసుకొచ్చారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించారు. మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచాడంటే ఆనాడు ఎన్టీఆర్ వేసిన పునాదే కారణం. మనలానే ఎన్టీఆర్ కూడా సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పనిచేసి అంచెలంచెలుగా ఎదిగారు. క్రమశిక్షణతో జీవించారు. ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినీ వినీలాకాశంలో వెలుగొందారు. రాముడు ఎలా ఉంటాడో మనకు తెలీదు. మనకు రాముడు, శ్రీకృష్ణుడు అంటే ఎన్టీఆరే అని చంద్రబాబు అన్నారు. ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. విర్రవీగిన నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్టీఆర్ మరణించి 29 ఏళ్లయినా ఆయనపై ప్రజల్లో అభిమానం అలాగే ఉందంటే ఆయన చేసిన మంచి పనులు కారణం. ఎన్టీఆర్ గారి 29వ వర్ధంతి సందర్భంగా కార్యకర్తలు... పేదరికం లేని సమాజం కోసం నిరంతరం పనిచేస్తామని సంకల్పం చేయాలి. శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో కడపలో 6 నెలల్లో పార్టీ కార్యాలయం పూర్తిచేస్తాం. ఆగస్టు 15 నాటికి కడపలో పార్టీ ఆఫీస్ ప్రారంభిస్తాము. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మైదుకూరులో ప్రారంభిస్తున్నాము. ప్రతి నెలా 3వ శనివారం రాష్ట్రమంతటా ఈ కార్యక్రమం జరుగుతుంది. మన ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆలోచనలు బాగుంటాయి. అందరం కలిసికట్టుగా స్వచ్ఛాంధ్ర సాధిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.



## అద్దె ఇళ్లల్లో నివసించే వారికీ ఫ్రీ కరెంట్, నీరు

- మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్

**టీ మీడియా ,జనవరి 18, ఢిల్లీ :**

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార ఆమ్‌ఆద్మీ ఢిల్లీ ప్రజలకు వరుస హామీలను ప్రకటిస్తోంది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తాజాగా మరో హామీని ప్రకటించారు. తమ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే దేశ రాజధానిలోని అద్దె ఇళ్లల్లో నివసించే వారికి ఉచిత విద్యుత్, నీరు అందిస్తామని పేర్కొన్నారు. పూర్వాంచల్‌కు చెందిన అనేక మంది కౌలుదారులకు సైతం ఉచిత విద్యుత్, నీటి సౌకర్యాలు అందిస్తామని హామీ ఇచ్చారు. నేను ఢిల్లీలో ఎక్కడికి వెళ్లినా కిరాయిదారులు నాతో ఇలా చెబుతారు. మీ పాఠశాలల వల్ల మేం లబ్ధి పొందుతున్నాం. మొహల్లా క్లినిక్స్, ఆస్పత్రుల వల్ల, ఉచిత బస్సు సేవలు, ఉచిత తీర్థయాత్ర సేవలు పొందుతున్నామని చెబుతారు. కానీ ప్రభుత్వం నుంచి ఉచిత విద్యుత్, నీళ్లు మాకు రావడం లేదని వాపోతున్నారు. నేను ఏం చెప్పదలచుకున్నానంటే ఈ ఎన్నికల్లో మా ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే కిరాయిదారుల కోసం పథకాలు, వ్యవస్థను తీసుకొస్తాం. వాటి నుంచి కిరాయిదారులకు విద్యుత్, నీళ్లు ఉచితంగా వస్తాయి" అరవింద్ కేజ్రీవాల్, ఆప్? అధినేతఅన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో దేశ రాజధానిలోని ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు ఉచితాల వైపు దృష్టి సారించాయి. తాము అధికారంలోకి వస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, ఉచిత రేషన్ కిట్లు, ఏడాదిపాటు నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ. 8,500, మహిళలకు ప్రతినెలా రూ. 2,500 ఆర్థికసాయం, రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా వంటి ప్రయోజనాలు కల్పిస్తామని కాంగ్రెస్ పేర్కొంది.

# విజయవాడకు హోం మంత్రి అమిత్‌షా

- ఘన స్వాగతం పలికిన నేతలు
- సీఎం చంద్రబాబు నివాసంలో విందు



**టీ మీడియా, జనవరి 18, విజయవాడ:**

రాష్ట్ర పర్యటనలో భాగంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన అమిత్?షాకు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. అమిత్?షా స్వాగత కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు: తెలుగుదేశం పార్టీ నుంచి మంత్రి నారా లోకేశ్, హోం మంత్రి వంగలపూడి అనిత, చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్ స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసానికి అమిత్ షా వెళ్లనున్నారు. ఈ రాత్రికి చంద్రబాబు నివాసంలో అమిత్ షా విందు చేయనున్నారు.

### మూడు పార్టీల అధ్యక్షులతో విందు

చంద్రబాబు నివాసంలో జరగనున్న విందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, పలువురు సీనియర్ నేతలు హాజరు కానున్నారని నేతలు తెలిపారు. అందుకుగాను గన్నవరం విమానాశ్రయం నుంచి ఉండవల్లి వరకూ దారి పొడవునా స్వాగత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. చంద్రబాబు నివాసంలో విందు భేటీ ముగిసిన తర్వాత తిరిగి విజయవాడలోని ప్రైవేట్ హోటల్లో అమిత్ షా రాత్రి బస చేయనున్నట్లు అధికారులు తెలిపారు.




## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు

3లో..

# హత్యాచారం చేసింది అతడే

- వైద్యురాలి కేసులో కోల్‌కతా కోర్టు తీర్పు



**టీ మీడియా ,జనవరి 18, కోల్‌కతా :**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్?జీ కర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చింది. అతడికి జనవరి 20న శిక్ష ఖరారు చేయనుంది. భారతీయ న్యాయ సంహితలోని 64, 66, 103/1 సెక్షన్ల కింద దోషి సంజయ్‌రాయ్‌కు కోర్టు శిక్ష ఖరారు చేయనుంది. ఈ సందర్భంగా కోర్టులో మాట్లాడిన దోషి సంజయ్‌రాయ్, తాను ఈ నేరానికి పాల్పడలేదని తెలిపాడు. ఈ కేసులో తనను తప్పుగా ఇరికించారని అన్నాడు. నేరం చేసిన వారిని వదిలేశారని, ఇందులో ఒక ఐపీఎస్ పాత్ర ఉందని తెలిపాడు. సోమవారం శిక్ష ఖరారు సందర్భంగా దోషి సంజయ్‌రాయ్ మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తామని సీల్దా కోర్టు అదనపు జిల్లా జడ్జి వ్యాఖ్యానించారు. కోర్టు తీర్పు సందర్భంగా సీల్దా కోర్టు బయట పెద్ద ఎత్తున ప్రజలు గుమికూడారు. వైద్యురాలికి న్యాయం జరగాలని నినాదాలు చేశారు.

### ఇదీ జరిగింది

గత ఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచార ఘటన జరిగింది. సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న వైద్యురాలిపై నిందితుడు సంజయ్‌రాయ్ అత్యాచారానికి పాల్పడి, హత్య చేశాడు. ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సివిక్ వాలంటీరైన సంజయ్ రాయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్టు చేశారు. అయితే కోల్‌కతా పోలీసులు కేసును తప్పుదోవపట్టిస్తున్నారని ఆరోపణలు రావడం వల్ల కలకత్తా హైకోర్టు ఈ కేసును సీబీఐకి అప్పగించింది. ఆగస్టు 14న కోల్‌కతా పోలీసుల నుంచి హత్యాచార కేసును సీబీఐ స్వీకరించింది. నిందితుడు సంజయ్‌కు లై డిటెక్టర్ టెస్?ను నిర్వహించింది. ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార కేసు దర్యాప్తులో భాగంగా 120 మందికి పైగా సాక్షుల వాంగ్మూలాలను సీబీఐ నమోదు చేసింది. నేరం జరిగిన ప్రదేశంలో నిందితుడు ఉన్నాడని చెప్పడానికి సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలను సేకరించి కోర్టుకు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ ఒక్కడే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు సీబీఐ పేర్కొంది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగపత్రంలో ప్రస్తావించలేదు. ఈ కేసులో నిందితుడు సంజయ్ రాయ్‌కు సంబంధించిన డీఎన్ఏ, మృతిరాలి శరీరంపై లభ్యమైనట్లు సీబీఐ వెల్లడించింది. ఘటనాస్థలంలో లభ్యమైన వెంట్రుకలు, బ్లూటూత్ ఇయర్ ఫోన్ నిందితుడివేనని తెలిపింది. మృతురాలి రక్త నమూనాలు సంజయ్ రాయ్ దుస్తులు, చెప్పులపై లభ్యమైనట్లు రుజువులను అభియోగపత్రంలో సీబీఐ పేర్కొంది.

### సంజయ్ రాయ్‌కు మరణ శిక్ష విధించాలి

నిందితుడు సంజయ్ రాయ్‌కు మరణశిక్ష విధించాలని న్యాయస్థానంలో సీబీఐ వాదించింది. సంజయ్ రాయ్ తరఫు న్యాయవాదులు మాత్రం తమ క్లయింట్ నిర్దోషి అని, అతనికి వ్యతిరేకంగా సాక్ష్యాధారాలను చిత్రీకరించి ఈ కేసులో ఇరికించారని వాదించారు. జనవరి 9న ఈ కేసులో వాదనలు పూర్తయ్యాయి. సోమవారం తీర్పు వెలువడింది.

### దర్యాప్తు సగమే జరిగింది

మరోవైపు బాధితురాలి తల్లిదండ్రులు మాత్రం దర్యాప్తు సగమే జరిగిందని ఆరోపిస్తున్నారు. ఈ కేసులో ఇతర నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. తమ కుమార్తెకు న్యాయం జరిగే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. ఘటనా స్థలంలో ఆధారాలను ధ్వంసం చేశారని ఆరోపించారు.

### నిందితుడి ప్రవర్తనలో మార్పులు

తీర్పు తేదీ దగ్గరపడినప్పుడు నిందితుడు సంజయ్‌రాయ్ ప్రవర్తనలో మార్పు వచ్చినట్లు జైలు వర్గాలు చెబుతున్నాయి. ఆహారం, ఔషధాలు తీసుకోవడం నిందితుడు తగ్గించాడని పేర్కొన్నాయి. నిందితున్ని ప్రత్యేక సెల్‌లో ఉంచి అతనిపై నిరంతరం నిఘా ఉంచారు. అతని కార్యకలాపాలు పర్యవేక్షించడానికి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇక ఈ కేసులో ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్ ఛార్జి అభిజిత్ మండల్‌ను అరెస్టు చేసింది. సాక్ష్యాలు తారుమారుచేశారన్న ఆరోపణలపై వారు అరెస్టు కాగా, తర్వాత వారికి ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ లభించింది. వారు అరెస్టయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ ఛార్జ్‌షీట్‌ను ఫైల్ చేయకపోవడం వల్ల ఈ బెయిల్ లభించింది.



## నేటితో ముగియనున్న వైకుంఠ ద్వార దర్శనం

- తిరుమలలో పెరిగిన రద్దీ

3లో..

# చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు

- పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన పవన్ కల్యాణ్

**టీ మీడియా ,జనవరి 18,గుంటూరు:**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. కరోనా వంటి పరిస్థితుల్లో శుభ్రత గురించి తెలుస్తుందన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో, రాష్ట్రాభివృద్ధిలో పరిశుభ్రత కీలకపాత్ర పోషిస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గుంటూరు జిల్లా నంబూరులో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రతో కలిసి పంచాయతీల పరిధిలో చేస్తున్న స్వచ్ఛత కార్యక్రమాలు, డంపింగ్ యార్డు నిర్వహణను స్వయంగా

మిగతా 3లో..



# నందమూరి తారక రామారావు వర్ధంతి

- ఎన్టీఆర్ ఘాట్ వద్ద కుటుంబసభ్యుల నివాళులు



**టీ మీడియా ,జనవరి 18,హైదరాబాద్ బ్యూరో :**
టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి నేడు. ఆయన మరణించి నేటికి 29 ఏళ్లు గడిచిన సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద కుటుంబసభ్యులు నివాళులు అర్పించారు. సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, రామకృష్ణ ఘాట్?కు చేరుకుని అంజలి ఘటించారు. నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని బాలకృష్ణ కొనియాడారు.నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని బాలకృష్ణ తెలిపారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని పేదలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం నవరసాలకు అలంకారమని చెప్పారు. నందమూరి తారక రామారావు అంటే ఒక వర్సిటీ అని జాతికి మార్గదర్శమని పేర్కొన్నారు. అటువంటి వారికి మరణం ఉండదని బాలకృష్ణ వ్యాఖ్యానించారు.తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని స్థాపించారని నందమూరి రామకృష్ణ వివరించారు. 9 నెలల్లోనే తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ను సీఎం చేశారని గుర్తుచేశారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని నందమూరి తారక రామారావు చాటారని చెప్పారు. మరోవైపు మంత్రి నారా లోకేశ్, నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. నాయకుడిగా, ముఖ్యమంత్రిగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. నాడు ఎన్టీఆర్ ప్రభంజనం సృష్టించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని మంత్రి లోకేశ్ గుర్తుచేశారు. అనేక సంస్కరణలు తెచ్చారని చెప్పారు. టీడీపీ కోటి మంది సభ్యత్వాలు తీసుకోవడం గర్వకారణమని తెలిపారు. తెలుగు జాతి ఎక్కడ ఉన్నా అగ్రస్థానంలోకి ఎదగాలని ఆకాంక్షించారు. నందమూరి తారక రామారావు రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదని ప్రభంజనమని లోకేశ్ వెల్లండించారు.ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తుల్లో సమాన వాటా తదితర సంస్కరణలు తీసుకొచ్చారని లోకేశ్ గుర్తుచేశారు. ఆయకు తప్పనిసరిగా భారతరత్న వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. తెలుగు ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తామని వివరించారు. విశాఖ ఉక్కును కాపాడుకుంటామని వెల్లడించారు. తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై చర్చిస్తున్నట్లు త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో 1.60 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని టీడీపీపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉందని నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. అంతకుముందు జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్ ఎన్టీఆర్ ఘాట్?కి చేరుకొని నివాళులర్పించారు. ఘాట్ వద్ద పుష్పగుచ్ఛాన్ని ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కాసేపు అక్కడే కూర్చొని నటుడిగా, నాయకుడిగా సమాజానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

## ఆర్టీసీ బస్సులో చెలరేగిన మంటలు

- ప్రయాణికులకు తప్పిన ప్రమాదం



**టీ మీడియా ,జనవరి 18,నెల్లూరు :**
జిల్లా ఉలవపాడు వద్ద జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం తప్పింది. ఆర్టీసీ బస్సులో మంటలు వ్యాపించి వాహనం పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం మన్నేటికోట వద్ద జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 19 మంది ప్రయాణికులు ఉన్నప్పటికీ వారు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఇదీ జరిగింది?: తిరుపతి నుంచి తిరువూరుకు వెళుతున్న సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు రాత్రి 2:20 నిమిషాల సమయంలో మన్నేటికోట అడ్డరోడ్డు వద్ద టీ తాగేందుకు నిలిపారు. కొందరు ప్రయాణికులు బస్సులో నుంచి పొగలు రావడం గమనించి మిగిలిన వారిని అప్రమత్తం చేసి బస్సు నుంచి దించేశారు. ప్రమాద సమయంలో బస్సులో 19 మంది ప్రయాణికులు ఉన్నారు.జగ్గయ్యపేటకు చెందిన నాగేశ్వరరావు అనే వ్యక్తి 11 మంది కుటుంబ సభ్యులతో విజయవాడకు వెళ్తున్నారు. అతను మంటలను చూసి పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించేందుకు ప్రయత్నించినా స్పందన లేదని నాగేశ్వరరావు వాపోయారు. బస్సులో ఉన్న లగేజీ పూర్తిగా తగలబడిపోవడంతో ప్రయాణికులు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు.అర్ధరాత్రి రెండున్నర గంటల సమయంలో మన్నేటికోట అడ్డురోడ్డు వద్ద టీ తాగేందుకు నిలిపారు. ఆ సమయంలో మేమంతా బస్సులో నుంచి పొగలు రావడం గమనించి మిగతావారిని సైతం అప్రమత్తం చేసి బస్సు నుంచి దింపేశాం. తరువాత మంటలు క్రమంగా విస్తరించి బస్సు మొత్తం తగలబడిపోయింది" –ప్రయాణికులుబాధితులను విజయవాడకు తరలింపు: బస్సు దగ్ధమైన ఘటనలో బాధితులను విజయవాడకు తరలించారు. అక్కడి నుంచి ప్రత్యేక ఏర్పాట్లు చేసి వారి స్వస్థలాలకు తరలించారు. బస్సు ప్రమాద బాధితులతో ఆర్టీసీ అధికారులు మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఒంగోలుకు చెందిన కనకారావు అనే ప్రయాణికుడు బ్యాగులో ఉన్న నగదు మంటల్లో కాలిపోయింది.ఆర్టీసీ ఛైర్మన్ దిగ్భ్రాంతి: ఆర్టీసీ బస్సు దగ్ధం కావడం దురదృష్టకరమని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ అన్నారు. ప్రమాదంలో ప్రయాణికుల సామన్లు మాత్రం కాలిపోయాయని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు అధికారులు ఘటనాస్థలానికి వెళ్లారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

- ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం అందాలి ఎమ్మెల్యే



**టీ మీడియా, జనవరి 18, వనపర్తి బ్యూరో :**
శ్రీ రంగాపురం మండలం తాటిపాముల గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తారని ప్రభుత్వం పరంగా అందజేసే పథకాలను ప్రతి ఇంటికి చేరేలా చూస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.18 లక్షల వ్యయంతో గ్రామంలోని పాఠశాలలో నిర్మించే అదనపు గదుల నిర్మాణాలకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టిందని ఆర్టీసీ బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం, సబ్సిడీ సిలిండర్లు, అనేక పథకాలను అమలు చేసిందన్నారు.జనవరి 26 గణతంత్ర దినోత్సవ నాటి నుంచి మరో నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే వివరించారు.త్వరలోనే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంలో అమలుపరిచే తులం బంగారం, మహిళలకు 2500 మృతి, 4000 పెన్షన్ అమలు చేస్తామని ఆయన చెప్పారు.రైతులకు మద్దతు ధర ఇస్తూనే సాగు చేసిన ప్రతి రైతుకు క్వింటాల్ గో 500 బోనస్సు ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్దజీత గాడిలా పని చేస్తానని మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీనే అని, నేను కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గానే ఉన్నానని, మన పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కాంగ్రెస్ పార్టీనే అని, రానున్న ఎన్నికల్లో సైతం ప్రతి గ్రామం నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీలను కాంగ్రెస్ పార్టీ వల్లనే గెలిపిస్తే అభివృద్ధి త్వరితగతిన అవుతుందని ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తులను గెలిపించాలని ఆయన సూచించారు.తాటి పాముల గ్రామ శివారులోనే ఒక పెద్ద ఇండస్ట్రియల్ రాబోతుంది, దాంతోపాటు, నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్ రాబోతుందని ఎమ్మెల్యే చెప్పారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి పిఎసిఎస్ దీర్ఘకాలికరణాలు తీసుకున్న రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వన్ టైం సెటిల్మెంట్ ఓటిఎస్ వెసులుబాటును కల్పించిందని అన్నదాతలందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలో 5లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణం పనులు ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, వైస్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, మాజీ యంపిటీసి పార్వతమ్మ, వెంకటయ్య నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, డైరెక్టర్ వాసుదేవారెడ్డి, తాసిల్దార్, ఎంపీడీవో పంచాయతీరాజ్ డిఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**టీ మీడియా, జనవరి 18, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో రాంనగర్ కాలనీ 13 వ వార్డుకు చెందిన చీర్ల అనంతమ్మ శనివారం మరణించడం జరిగింది. స్థానిక మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వనపర్తి, తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వార్డు నాయకులు అందరు కలిసి మరణించిన చీర్ల అనంతమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## బ్యాంకులు సేవల పట్ల అవగాహన కలిగి ఉండాలి

- ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన
- మహిళ సాధికారత కేంద్రంలిటరసీ సుమ



**టీ మీడియా, జనవరి 18, వనపర్తి బ్యూరో :**
గ్రామీణ ప్రజలందరూ బ్యాంకులు అందిస్తున్న సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికార శాఖ కేంద్రం ఫైనాన్షియల్ లిట్రసి సుమ అన్నారు. శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో మిషన్ శక్తి లో భాగంగా ఘణపూర్ మండలంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత పై మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన మొదలగు పథకాల గురించి వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా 10 ఏళ్ల లోపు బాలికలకు పొదుపు ఖాతాలను తెరవాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి, ఆర్థిక మోసాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100, వయోవృద్ధులు 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో , జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, ఏపిఎం రాంబాబు, సఖి కేంద్రం కేస్ వర్కర్ శ్రావణి, మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సాయి లీల, వివోఏలు, ఈసీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్న మాజీ మంత్రి



**టీ మీడియా , జనవరి 18, వనపర్తి బ్యూరో :**
స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ ఉంగ్లమ్.అలేఖ్య తిరుమల్ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ ధర్మకర్త అయ్యలూరి రఘునాథశర్మ ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి వారి పట్టువస్త్రాన్ని నిరంజన్ రెడ్డి కి అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరము ప్రజలందరి జీవితాలలో సుఖసంతోషాలు నింపాలి అని ఆకాంక్షించారు.నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,చంద్రశేఖర్, వేణు రెడ్డి,యుగంధర్ రెడ్డి,తోట. శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## దాతలు సహకరించగలరు

- దేవాలయ కమిటీ సభ్యులు



**టీ మీడియా,జనవరి 18,చర్చి గాగిల్లాపూర్:**
చర్చి గాగిల్లాపూర్ రాజీవ్ గాంధీ నగర్ లోని శ్రీ శివ సాయి దేవాలయ ప్రాంగణం నందు శివాలయ నిర్మాణం అత్యంత వేగవంతంగా జరుగుతున్నది.కావున ప్రతి ఒక్క భక్తుడు మీకు తోచిన సహాయం ధన రూపేణా లేదా వస్తు రూపేణా చేయటమే కాకుండా మీకు పరిచయం ఉన్నవారికి కూడ ఈ విషయం తెలియపరిచి వారి వద్ద నుంచి కూడ నిర్మాణమునకు తగిన సహాయ సహకారాలు అందేలా చూసి ఈ దేవాలయ నిర్మాణ కార్యక్రమం లో భాగస్వాములు కాగలర ని శనివారం దేవాలయ కమిటీ సభ్యులు పెర్కొన్నారు.

## పోలవరం ప్రాజెక్టులో పురోగతి

- నూతన డయాఫ్రం వాల్ పనులుప్రారంభం



**టీ మీడియా ,జనవరి 18,ఏలూరు:**
జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద నూతన డయాఫ్రం వాల్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి. గత వైఎస్సార్సీపీ హయాంలో ప్రాజెక్టు పనులు నిలిచిపోగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులను వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలోనే కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన పనులను ఇవాళ కాంట్రాక్టు సంస్థ ప్రారంభించింది.ఇందులో భాగంగా ఉదయం 10:19 గంటలకు కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను జలవనరుల శాఖ అధికారులు ప్రారంభించారు. ముందుగా ప్రాజెక్టు ప్రాంతంలో లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. అనంతరం భారీ యంత్రాలకు పూజలు చేశారు. పనులను బావర్ కంపెనీ ప్రతినిధులు ప్రారంభించగా ఇరిగేషన్ అధికారులు సమీక్షించారు. ఈ నిర్మాణం కోసం ప్లాస్టిక్ కాంక్రీట్–టీ5 మిశ్రమాన్ని వినియోగించనున్నారు. కనిష్ఠంగా 20 మీటర్లు, గరిష్ఠంగా 94 మీటర్ల లోతు నుంచి నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకోసం 3 ట్రెంచ్ కట్టర్లు, 3 భారీ గ్రాబర్లు, 3 డిశాండింగ్ యూనిట్లు వంటి భారీ యంత్రాలను జర్మనీ నుంచి తెప్పించారు.మరోవైపు 1.396 కిలోమీటర్ల పొడవైన డయాఫ్రం వాల్ నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందించారు. 1.5 మీటర్ల మందంతో నది ప్రవాహ మార్గంలో భూమి లోపల దీని నిర్మాణం చేపట్టనున్నారు. సగం నిర్మాణం పూర్తి కాగానే సమాంతరంగా దాని పైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణ షెడ్యూల్ జారీ చేసింది. కొత్త డయాఫ్రం వాల్ కోసం రూ.990 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనుంది. నిర్దేశించిన లక్ష్యానికి ముందుగానే దీని నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.: మొత్తం ప్రాజెక్టు పూర్తయితే 194 టీఎంసీల మేర నీటిని నిల్వ చేయవచ్చు. గతంలో టీడీపీ హయాంలోనే డయాఫ్రం వాల్ నిర్మించినా వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2020 గోదావరి వరదలకు అది మూడు చోట్ల దెబ్బతింది. ఇసుక కోతకు గురై అగాథాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం వాటిని పూడ్చి, ఇసుకను వైబ్రో కాంపక్షన్ విధానంలో గట్టిపరిచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం చేపడుతున్నారు. ఇందులో భాగంగా మొత్తం 383 ప్యానెల్స్‌తో లక్ష క్యూబిక్ మీటర్లకు పైగా ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమాన్ని వినియోగించనున్నారు.


## ప్రభుత్వ హాస్పిటల్లో వైద్య సేవలు మెరుగు పరచాలి

- డాక్టర్స్ లేక ప్రజలకు ఇబ్బందులు



**టీ మీడియా, జనవరి 18, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో వైద్య సేవలు మెరుగు పరచాలని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ తెలిపారు.ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో కొదరు స్పెషలైజెషన్ సంబంధిత డాక్టర్లు స్కాని%శీ%గ ,డెంటల్ డాక్టర్స్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. తెలంగాణా రాష్ట్రం విద్యా, వైద్యం , ఉపాది తో పాటు వ్యవసాయంలో ముందుకు సాగాలని తెలిపారు.ఒక వ్యక్తీ అనారోగ్యంతో బాధ పడుతూ లైన్ లో నిలబడి ఓ.పి తీసుకొని మరి డాక్టర్ రూం దగ్గరికి వెళితే చివరకు సంబంధిత డాక్టర్ లేరు అని తెలిస్తే వ్యక్తీ ఎలా ఇబ్బంది పడుతున్నట్లు అర్థం చేసుకోవాలనీ తెలిపారు.జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో వైద్యులకు సరైన వైద్య మిషనరిని అందుబాటులో ఉంచేలా రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టాలి. సకాలంలో వ్యాధిగ్రస్తున్ని బట్టి సంబంధిత డిపార్ట్మెంట్ లో వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి. ఉచితాల కన్న ముందు విద్యా, వైద్యాన్ని ఉచితంగా ఉన్నతంగా మెరుగు పరిచేలా ప్రజలకు అందించాలనీ కోరారు .అన్నింటి కన్న క్షేత్ర స్థాయి పర్యవేక్షణ, అడ్వాన్స్ ఆర్థిక నిధులను ఈ రెండు సంక్షేమాలకు కేటాయించాలని కోరారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, జనవరి 18, వనపర్తి బ్యూరో :**
శ్రీరంగాపురం మండలం కంబాళపురం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, వైస్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పార్వతమ్మ, వెంకటయ్య, నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, డైరెక్టర్ వాసుదేవారెడ్డి, తాసిల్దార్, ఎంపిడిఓ, పంచాయతీరాజ్ డిఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీధర్ రెడ్డి హత్య కేసు పై బిజెపి ధర్నా

**టీ మీడియా జనవరి 18,చిన్నంబావి:**
చిన్నంబావి మండలం లోని లక్ష్మింపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకుడు బొడ్డు శ్రీధర్ రెడ్డి ని హత్య చేసి సంవత్సరం అవుతున్న ఇంతవరకు నిందితులను పట్టుకోని అసమర్థ ప్రభుత్వం శ్రీధర్ రెడ్డి ని హత్య చేసిన వారు ఎవరో తెలిసిన కూడా అధికార పార్టీ నాయకుడి అండ తో ఏథేచ్ఛగా తిరుగుతున్న నిందితులపై ఎఫ్ఐఆర్ అయినా కూడా నిందితులను అరెస్టు చేయని వైనం కాంగ్రెస్ ప్రభుత్వంది అనీ నిజమైన నిందితులను అరెస్టు చేయకుండా అదే గ్రామంలో ఉండే అమాయకులను చిత్రహింసలకు గురి చేస్తున్న దారుణమైన పరిస్థితి అనీ చిన్నంబావి మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తాలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నాయకుడు బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య చేసిన దుండగులను అతి త్వరలో అరెస్టు చేసి చూపాలని బిజెపి పార్టీ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు, ధర్నా లో మాట్లాడారు.ఇప్పటికే శ్రీధర్ రెడ్డి హత్య నిందితులకు వంటపడుతున్న అధికారులు, కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంగా పట్టించుకోలేదంటే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అనీ అరెస్టు చేయించకపోతే సీఎం రేవంత్ రెడ్డి, తక్షణమే పదవికి రాజీనామా చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు, ధారాసింగ్, చిన్నంబావి మండల అధ్యక్షుడు జగ్గారి శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ, మాజీ ప్రజా ప్రతినిధులు,అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ మండలాల అధ్యక్షులు, బిజెపి పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పక్షం రోజుల్లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు

- త్వరలోనే కొత్త ఆసుపత్రి కి అనుమతులు
- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**టీ మీడియా ,జనవరి 18, ఆత్మకూరు :**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మక్తల్ ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే ఆత్మకూరులోని స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించి వైద్యులు మరియు సిబ్బంది లేకపోవడాన్ని అసహనం వ్యక్తం చేశారు.ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రిలో పక్షం రోజుల్లోగా మూడున్నర కోట్ల నిధులతో డయాలసిస్ కేంద్రము ఏర్పాటు చేస్తున్నట్లు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రకటించారు. ఈ విషయమై వైద్య ఆరోగ్య శాఖ నుంచి అనుమతులు వచ్చాయని ఈనెల 21వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆత్మకూరు పట్టణానికి విచ్చేస్తున్నారని వెల్లడించారు. పట్టణ శివారులోని పిజెపి క్యాంపులో కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.18 కోట్లతో 50 పడకల ఆసుపత్రికి ప్రతిపాదనలు చేపడుతున్నామని తెలిపారు. రూపాయలు 35 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్ల, తులసిరాజ్ , మొగిలి గంగదర్ గౌడ్, రామ లక్ష్మారెడ్డి,వెంకటేష్ సుదర్శన్ శెట్టి,బుచ్చన్న నాగేష్ నరసింహ తుకారం మనీ వర్ధన్ రెడ్డి వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకకు హాజరైన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, జనవరి 18, వనపర్తి బ్యూరో :**
గోపాల్ పేట మండల కేంద్రంలో తమ్మలి శివ ప్రసాద్ – శారద వారి ఆహ్వానం మేరకు వారి మనవరాలు రెండవ పుట్టినరోజు వేడుకకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై శ్రీహరిణి నీ అక్షింతలు వేసి దీవించడం జరిగింది. కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని శ్రీహరిణి నికి కేక్ తినిపించడం జరిగింది. శివ ప్రసాద్ కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా మాట్లాడుతూ గడిపారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట మండల్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుధాకర్ రావు ,సీనియర్ నాయకులు శీనన్న , పోలికపాడు మాజీ ఎంపీటీసీ శేఖర్ , మున్నూరు గ్రామ అధ్యక్షులు దిర్మల్ , జయ చంద్రుడు , గట్టు రాజు , ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# నెలాఖరు వరకు కొత్త అధ్యక్షుడు ఖరారు

- ఆర్ఎస్ఎస్ వ్యక్తే కావాలన్న నిబంధన లేదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**టీ మీడియా, జనవరి 18,హైదరాబాద్ బ్యూరో :**
జనవరి నెలాఖరుకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని, కొత్త అధ్యక్షుడు పేరు ఖరారవుతుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అధ్యక్ష పదవికి ఆర్ఎస్ఎస్ వ్యక్తే ఉండాలనే నియమం ఏం లేదన్నారు. నామినేటెడ్ ప్రక్రియ ద్వారానే కొత్త అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఇప్పుడు నియమించిన వ్యక్తే అధ్యక్షుడిగా కొనసాగుతారని వెల్లడించారు.అప్పటి వరకు ఆందోళనలు చేయం : స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం సీట్లకు పోటీ చేస్తామని, ఈసారి మెజారిటీ సీట్లు గెలుస్తామని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. స్థానిక పోరులో బీజేపీకి మాత్రమే ఓట్లు అడిగే హక్కు ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఫ్యామిలీ లిమిటెడ్ పార్టీగా ఆయన అభివర్ణించారు. సంస్థాగత ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఆందోళనలు, పోరాటాలు చేయకూడదని జాతీయ నాయకత్వం ఆదేశాలు ఉన్నాయని, అందుకే అలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదన్నారు.

### ఉచితాలు వద్దని మేమెప్పుడు చెప్పలేదు

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. ఇప్పటికే 610 మండలాల అధ్యక్షుల నియామకాలు పూర్తి చేశామని, మండలాల్లో మహిళా అధ్యక్షులను కూడా నియమించినట్లు తెలిపారు. 50శాతం బీసీలను మండలాలకు అధ్యక్షులుగా నియమించామని, 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పిస్తున్నామని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రచారం చేసినంత మాత్రాన దిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని, రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని పథకాలను అమలు చేయాలన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారమే ఏపీకి నిధులను కేటాయించినట్లు తెలిపారు.

### 200 ఎకరాలు ఇస్తే సరి

చిరంజీవి సినీ పరిశ్రమలో మెగాస్టార్. అందుకే తాను ఇటీవల సంక్రాంతి వేడుకలకు రావాలని ఆహ్వానం పలికినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తాము అమలు చేస్తున్నామని కిషన్ రెడ్డి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయిస్తే వరంగల్ ఎయిర్ పోర్ట్ నిర్మించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకోసం 200 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందన్నారు.దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడం వల్ల డబ్బు, సమయం ఆదా అవుతుందని అన్నారు. ప్రతి ఏడాది ఎన్నికలు నిర్వహించడం వల్ల అభివృద్ధి నిలిచిపోతుందని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అప్పులపాలు చేశారని ఆక్షేపించారు. రేవంత్ రెడ్డి మాటలు ప్రజలు నమ్ముతారా? అని ఎద్దేవా చేశారు. జీహెచ్ఎంసీలో 7 నెలల నుంచి వీధిలైట్ల కొరత తీవ్రంగా ఉందని, ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ధ్వజమెత్తారు.స్థానిక ఎన్నికలు నిర్వహిస్తేనే కేంద్రం నిధులు : గ్రామాల్లో సంక్షేమ పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అమలవుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే జీతాలు సైతం ఇవ్వలేకపోతుందని ఆరోపించారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో నిధులు ఎలా ఖర్చు చేస్తుందని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తేనే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలనే నిబంధన ఉందని, 76,77 రాజ్యాంగ సవరణలోనే ఈ నిబంధన ఉందన్నారు.

### హైడ్రా కొత్తదేం కాదు

ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బులు వెతకాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీర్లు కొనుగోలు చేసిన డబ్బు కూడా డైవర్ట్ చేశారని, ఇప్పుడు ఆ కంపెనీ వారు బీర్లు సరఫరా చేయమని చెబుతున్నారన్నారు. హైడ్రా అనేది కొత్త సంస్థ కాదని, గతంలో కూడా చెరువులు కబ్జా చేస్తే అనుమతి ఇవ్వలేదన్నారు. ఇప్పుడు హైడ్రా అదే చేస్తుందన్నారు. హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేస్?కు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని, ఆ బాధ్యత తాను తీసుకుంటానన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు పూర్తి చేస్తే రైల్ రింగ్ సర్వే చేసే అవకాశం ఉంటుందన్నారు. మూసీ సుందరీకరణ చేయాల్సిందే అని, పేదల ఇళ్లు కూల్చకుండా చేయాలని కిషన్ రెడ్డి హితవు పలికారు.

## చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు

(మొదటిపేజీ తరువాయి..)

పరిశీలించారు.తొలుత డంపింగ్ యార్డ్ ఆవరణలో మొక్కలు నాటిన పవన్ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో చేపట్టిన వర్మి కంపోస్ట్ తయారీ, ఇతర ఉత్పత్తుల్ని పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ కార్యక్రమం అయినా రాత్రికి రాత్రే అద్భుతాలు జరగవన్న పవన్, రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనకు ప్రజల సహకారం కూడా కావాలని విజ్ఞప్తి చేశారు. చెత్తను వేరు చేయడం, దాన్ని పునర్వియోగం చేయడం ద్వారా చెత్త నుంచి సంపదను సృష్టించవచ్చునని తెలిపారు.

**సజ్జల ఎస్టేట్'కు పవన్ కల్యాణ్**

చెత్తే కదా, దానిని ఏం చేస్తాం అనే భావన కాకుండా పునర్వినియోగానికి పనికొచ్చే చెత్తను ఇంట్లోనే వేరు చేయాలన్నారు. చెత్త నుంచి సంపదను సృష్టించాలన్నారు. చెత్త ద్వారా విద్యుత్ ప్లాంటు నిర్వహణ, వర్మీ కంపోస్టును తయారు చేసేందుకు సైతం స్థానిక పరిస్థితులను ఆధారంగా చేసుకొని స్థానిక సంస్థలు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఇంట్లోనే చెత్తను వేరు చేయడం, నిర్మూలించే కార్యక్రమం జరిగినపుడే చెత్త ఉత్పత్తి తగ్గుతుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.రాత్రికి రాత్రే అద్భుతాలు జరగవ్ – ప్రభుత్వ ఆలోచనకు ప్రజల

**సహకారం కావాలి : పవన్ కల్యాణ్**

పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచే అంశాన్ని పరిశీలిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న పారిశుద్ధ్య కార్మికుల బకాయిలను సైతం కూటమి ప్రభుత్వమే చెల్లించిందని తెలిపారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటారు. పారిశుద్ధ్య తరలింపు వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.

**విచారణలు వేగవంతం చేయండి**

అనంతరం పారిశుద్ధ్య పనుల్లోనూ, కృష్ణానదీ వరదల సమయంలో విలువైన సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులను పవన్ కల్యాణ్ సన్మానించారు. డిప్యూటీ సీఎం చేతుల మీదుగా సత్కారం అందుకోవడం పట్ల పారిశుద్ధ్య కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ సర్పంచ్ గా గెలిచినప్పటికీ గత ప్రభుత్వంలో గ్రామానికి సంబంధించిన ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోయానని, కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిధులు కేటాయించి, గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారని సర్పంచ్ జ్యోతి హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి చెస్ విజేతను సన్మానించిన వాకిటి శ్రీధర్ కౌన్సిలర్ భార్గవి ప్రేమ్ నాథ్

**టీ మీడియా, జనవరి 18, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఓపెన్ చెస్ చాంపియన్షిప్ వనపర్తి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అండర్ 11 ఇయర్స్ స్థాయి చెస్ పోటీలలో వనపర్తి పట్టణం 29వ వార్డుకు చెందిన డాక్టర్ రవిచంద్ర శిరీష కుమారుడు రవీష్ చంద్ర జూనియర్ చెస్ 11 సంవత్సరాల లోపులో జరిగిన చెస్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి పొందాడు ఈ సందర్భంగా స్థానిక బారాస జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ భార్గవి ప్రేమాత్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు . ఈ సందర్భంగా జిల్లా భారత రాష్ట్ర సమితి అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్ పొందిన బాబును అధిగమించి విజయం సాధించిన రవిచంద్ర ను ఘనంగా సన్మానించి అభినందించారు ఇంకా ముమ్ముందు జాతీయ స్థాయిలో ఈ యొక్క ప్రతిభను కనబరిచి తల్లిదండ్రులకు వనపర్తి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని దీనికి రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలిచిన రవీష్ చంద్ర ను తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని మీకు కావలసినటువంటి సహాయ సహకారాలు మా వైపు నుండి సంపూర్ణంగా అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర తాతయ్య విశ్వమోహనా చారి, సత్యనారాయణ చారి, సత్యనారాయణ గౌడ్, మాధవరావు పల్లి శ్రీనివాసులు, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న వైకుంఠ ద్వార దర్శనం

**తిరుమలలో పెరిగిన రద్దీ**

**టీ మీడియా ,జనవరి 18,తిరుమల:**



శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. సంక్రాంతి సెలవులు, వారాంతం కావడంతో తిరుమలకు వెళ్లేందుకు భక్తులు సొంత వాహనాలలో తరలి రావటంతో తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ అమాంతం పెరిగిపోయింది. ఆదివారంతో వైకుంఠద్వార దర్శనం ముగియనుండటంతో టోకెన్లు కలిగిన భక్తులతో పాటు టోకెన్లు లేని భక్తులు తిరుమలకు తరలిరావడంతో భక్తుల సంఖ్య పెరిగింది.అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద రద్దీ పెరిగిపోవడంతో వాహనాల తనిఖీ కొంత ఆలస్యమవుతుంది. దీంతో వాహనాలు గో మందిరం వరకు బారులు తీరాయి. వాహనాలను తనిఖీ చేసి తిరుమలకు అనుమతించడానికి తితిదే అధికారులు చర్యలు చేపట్టి వాహన రద్దీని నియంత్రించారు. ఆదివారంతో వైకుంఠద్వార దర్శనం ముగియడంతో ఈ నెల 20న సర్వదర్శనం (ఎస్?ఎస్?డి) టోకెన్లను తిరుపతి కేంద్రాలలో జారీని నిలిపివేసింది. ప్రోటోకాల్? మినహా వీఐపీ బ్రేక్? దర్శనాలను ఈ నెల 20న టీటీడీ రద్దు చేసింది. ఆదివారం సిఫారసు లెటర్లను టీటీడీ స్వీకరించడం లేదు.తొమ్మిదో రోజు: తిరుమలలో తొమ్మిదో రోజూ వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయి. 8వ రోజు శ్రీవారిని 61,142 మంది భక్తులు దర్శించుకున్నారు. శుక్రవారం శ్రీవారికి 19,736 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. శ్రీవారికి రూ.3.15 కోట్లు హుండీ ఆదాయం లభించింది.ఆర్జిత సేవా టికెట్లు: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల సేవ, అర్చన, అష్టాదళ పాదపద్మారాధన సేవకు సంబంధించి ఏప్రిల్ కోటా టికెట్లను శనివారం ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఏప్రిల్ 10 నుంచి 12 వరకు నిర్వహించనున్న స్వామివారి సాలకట్ల వసంతోత్సవాలు, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలకు సంబంధించిన టికెట్లను జనవరి 21న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ వెల్లడించింది. వర్చువల్ సేవలు, దర్శన స్లాట్ల కేటాయింపునకు సంబంధించి ఏప్రిల్ కోటాను జనవరి 21న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు పేర్కొంది.

**మరిన్ని శ్రీవారి సేవలు - టికెట్ల విడుదల తేదీలు**

అంగ ప్రదక్షిణం కోటా – జనవరి 23 – ఉదయం 10 గంటలకు,శ్రీవాణి టికెట్ల ఆన్‌లైన్ కోటా – జనవరి 23 – ఉదయం 11 గంటలకువృద్ధులు, దివ్యాంగుల దర్శనం కోటా – జనవరి 23 – మధ్యాహ్నం 3 గంటలకు,ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300) టికెట్ల కోటా – జనవరి 24 – ఉదయం 10 గంటలకు,తిరుమల, తిరుపతిలలో గదుల కోటా – జనవరి 24 – మధ్యాహ్నం 3 గంటలకు,శ్రీవారి సాధారణ సేవ కోటా – జనవరి 27 – ఉదయం 11 గంటలకు,శ్రీవారి నవనీత సేవ కోటా – జనవరి 27 – మధ్యాహ్నం 12 గంటలకు,శ్రీవారి పరాకామణి సేవ కోటా – జనవరి 27 – మధ్యాహ్నం 1 గంటలకు

## బిజెపిలో చేరిన వివిధ పార్టీ నాయకులు

**టీ మీడియా జనవరి 18 దేవరకద్ర:**



దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ నాయకులు ఎవరికైనా నియోజకవర్గ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం మరియు దేశం కోసం ధర్మం కోసం పనిచేసే బిజెపి సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు నాయకులు డి ఆంజనేయులు, మొండి రాజు, మొండి కురుమన్న, మొండి చేన్నయ్య, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు


**టీ మీడియా ,జనవరి 18, ఆత్మకూరు :**



ఆత్మకూరు పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అమారహై ఆయన ఆశయాలను కొనసాగిస్తాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి డి అశోక్ కుమార్, ఎన్టీఆర్ అభిమానులు, కట్టెల మండి రాములు, తిరుపతయ్య గౌడ్, లచ్చన్న గౌడ్, డి శ్రీనివాసరావు,రవికుమార్, రాములు, రవీందర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మేస్త్రి వెంకటన్న, నరసింహులు గౌడ్, వడ్డే మన్యం, కురుమూర్తి, కొండన్న, తదితరులు పాల్గొన్నారు.

## 21 నవైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాక

**టీ మీడియా, జనవరి 18, మక్తల్:**



మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో 150 పడకల ఆసుపత్రి శంకుస్థాపన,డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నియోజకవర్గ నికి విచ్చేయుచున్న తెలంగాణా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ. కార్యక్రమానికి సంబంధించి మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి.అనంతరం 150 పడకల ఆస్పత్రి కి శంకుస్థాపన జరుగు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు స్థానిక తాసిల్దార్ , మున్సిపల్ కమిషనర్, వైద్య శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు అనుకూలంగా లేని భూముల సర్వే

**టీ మీడియా ,జనవరి 18,ఎండపల్లి:**




మండలంలో సానబండ,ముంజంపల్లి రైతు భరోసా పథకంలో భాగంగా శనివారం పాతగూడూర్,సూరారం గ్రామాల్లో శనివారం పంట సాగుకి అనుకూలంగా లేని భూముల ను వ్యవసాయ,రెవెన్యూ పంచాయతీ రాజ్ అధికారులు సర్వే నిర్వహించారు.కార్యక్రమంలొ మండల వ్యవసాయ అధికారి మహేష్,ఏఇఓ లు సందీప్,మౌనిక,లావణ్య, రెవెన్యూ పంచాయతీ రాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## లోన్ కట్టాలని వేధించిన అధికారులు

- బ్యాంకులోనే రైతు ఆత్మహత్య

**టీ మీడియా, జనవరి 18,ఆదిలాబాద్:**
జిల్లా బేల మండలం రేణిగూడకు చెందిన రైతు ఆదిలాబాద్‌లోని ఐసీఐసీఐ బ్యాంకులో 2019 లో భూమిని కుదువ పెట్టి 3.50 లక్షల రుణం తీసుకున్నాడు. ఏడాదికి కొంత వడ్డీని కడుతూ వస్తున్నాడు. గత ఏడాది కాలంగా పంటలు సరిగా పండక వడ్డీ కట్టలేకపోయాడు. వడ్డీని చెల్లించలేని లేని పక్షంలో భూమిని జప్తు చేసుకుంటామంటూ బ్యాంకు అధికారులు తేల్చి చెప్పారు. దీంతో తనకు ఇన్నాళ్లు అన్నం పెట్టిన భూమి పోతుందని మనోవేదనకు గురైన రైతు దేవరావు పురుగుల మందు డబ్బాతో బ్యాంకుకు వచ్చి అందరూ చూస్తుండగానే క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు యత్నించాడు.గమనించిన సెక్యూరిటీ గార్డ్ రైతును పక్కనే ఉన్న కుర్చీలో కూర్చోబెట్టి బ్యాంకు అధికారులకు సమాచారం ఇచ్చాడు. అంతలోనే రైతు తీవ్ర అస్వస్థకు గురై అక్కడికక్కడే కూలిపోయి ప్రాణాలు విడిచాడు. ఈ ఘటనకు సంబందించిన దృశ్యాలు బ్యాంకు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పెద్ద పెద్ద బడా బాబులు బ్యాంకు లోన్లు తీసుకుని విదేశాలకు వెళ్లి ఎంజాయ్ చేస్తుంటే.. ఏం చేయలేని అధికారులు.. ఇలా చిన్న, సన్నకారు రైతులను వేధింపులకు గురిచేయడంపై పలవురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## మతాలు ,భాషలు వేరైనా భగవంతుడు ఒక్కరే

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జనవరి 18, వనపర్తి బ్యూరో :**
ప్రజాపిత బ్రహ్మకుమారి సంఘ అధ్యక్షురాలు బ్రహ్మకుమారి శోభ ఆహ్వానం మేరకు ప్రజాపిత బ్రహ్మ 56వ స్మృతి దినానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరు కావడం జరిగింది. స్మృతిదినంలో బ్రహ్మని స్మరించుకోవడం జరిగింది.చిన్నారెడ్డి మాట్లాడుతూబ్రహ్మకుమారిస్ ప్రకారం 1250 సంవత్సరాలు ఒక యుగంగా ఉంటుందని వారి భావన. మొదటి 1250 సంవత్సరాల యుగాన్ని సత్తయుగం అని తర్వాత యుగాన్ని త్రేతా యుగం, ద్వాపర యుగం, కలియుగం లో ప్రస్తుతం ఉన్నామని ఒక 50 సంవత్సరాల తర్వాతమళ్లీ సత్యయుగానికి వెళతామని వాళ్ళు భావన అని అన్నారు. మహిళలకు ఓర్పు ,పరిపాలన శక్తి ఉన్నందువల్లనే బ్రహ్మకుమారిస్ వాళ్లు మహిళలకు ప్రాముఖ్యత ఇస్తున్నారని అన్నారు. బ్రహ్మకుమారిస్ మాదిరిగానే ప్రజా ప్రభుత్వం కూడా మహిళలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుందని ఉన్నారు.బ్రహ్మకుమారిస్ కు 10 లక్షల సభ్యత్వాలు ఉన్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్ లో ఫ్రెండ్స్ తో బ్రహ్మకుమారిస్ ధ్యాన మందిరానికి సమయం దొరికినప్పుడల్లా వెళ్లి ధ్యానం చేసుకుంటానని అన్నారు.బ్రహ్మకుమారీస్ సంఘ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని చిన్నారెడ్డి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, అబ్దుల్లా, కోళ్ల వెంకటేష్, జానంపేట నాగరాజు, కర్ణాకర్ రెడ్డి, అక్తర్ భాయ్, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు

**టీ మీడియా, జనవరి 18,దుబ్బాక:**
తమది ముమ్మాటికి రైతు ప్రభుత్వం.రైతులకే కాదు.. రైతు కూలీలకూ అండగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.అందులో భాగంగా రైతు కూలీలను గుర్తించి ఆత్మీయ భరోసాను అమలు చేస్తాం.ఎమ్ఎన్ఆర్ఈజీఎస్ జాబ్ కార్డు ఉన్నవారికి రెండు విడతల్లో రూ.12 వేలు,అలాగే రైతు కూలీలకు సైతం రైతు భరోసా ను రెండు విడతల్లో రూ.12 వేలు చెల్లిస్తాం. ఇందుకు క్లస్టర్ల వారీగా విభజించి కమిటీలు వేశాం.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అసలైన అర్హులను గుర్తించి మొదటి విడతలో అందజేస్తాం. ప్రజలు ఎవరూ భయపడొద్దు.రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లను తప్పకుండా ఇస్తాం' అని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి,ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.పచ్చదనంతోనే మనకు ఆరోగ్యం,మంచి వాతావరణం కలుగుతుందని.. పచ్చదనాన్ని పెంచేందుకు కేంద్ర పథకమైన 'మా కా నామ్ పేడ్' (తల్లి పేరున చెట్ల పెంపకం) అన్న కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 18వ వార్డులో పట్టణ ప్రగతి, టీయుఎఫ్ఐడీసీ నిధులు రూ.40 లక్షల తో నిర్మించిన చిల్డ్రన్స్ పార్క్ ను, మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డులో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.73 లక్షలతో నిర్మించిన ఎఫ్ఎస్ టీపీ (మానవ విసర్జిత వ్యర్థాల శుద్ధి కేంద్రం) లను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ మను చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. పార్కులో పలువురు చిన్నారులను ఎత్తుకొని కాసేపు ముచ్చటించారు.

అనంతరం మండల పరిధిలోని సీఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని వడియారంలో చేగుంట మండలానికి చెందిన 70 మంది, నార్సింగి మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు రూ.1, 4,40,000 విలువగల కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు, గొల్లపల్లిలో రూ.1.82 లక్షలతో 33/కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సబ్ స్టేషన్ ద్వారా రాంపూర్,గొల్లపల్లి,జైతారం తాండ,రెడ్యా తాండ,హనుమాన్ తాండ,కొత్త వాల్య తాండ, లొల్య తాండ, సర్కమ్మ చెర్వు తాండాల ప్రజలకు లబ్ది చేకూరుతుందని వెల్లండించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో 100 మంది విద్యార్థుల సౌకర్యార్థం రూ.1 కోటి 54 లక్షలతో నిర్మించిన మోడల్ స్కూల్ హాస్టల్ ను ప్రారంభించామని, ఇది సిద్దిపేట జిల్లాలో 13 వ దని చెప్పారు.నియోజకవర్గంలో మొదటగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి మోడల్ హౌస్ కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లిలో రూ.1.కోటి 50 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్, వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, కౌన్సిలర్లు, డీపీఆర్ఓ రవికుమార్, ఫారెస్ట్ ఆఫీసర్లు సందీప్, మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, సిబ్బంది, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పలువురు పాల్గొన్నారు.

## పోలీస్ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత దామోదర్ మృతి

**టీ మీడియా, జనవరి 18,హైదరాబాద్:**



చత్తిస్ ఘడ్ బీజాపూర్ జిల్లా పూజారి కంకేర్ మారేడు బాక అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో తెలంగాణకు చెందిన మావోయిస్టు కీలక నేత మృతి చెందాడు. మావోయిస్టు తెలంగాణ కమిటీ కార్యదర్శి గా పనిచేస్తున్నా బడే చొక్కా రావు ఆలియాస్ దామోదర్ పోలీస్ కాల్పుల్లో మృతి చెందినట్లు మావోయిస్టు పార్టీ ప్రకటించింది, ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆయన మృతిచెందినట్లు మావో యిస్టు పార్టీ ఓ లేఖను విడుదల చేసింది. నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో దామోదర్‌తో పాటు మరో 17 మంది మరణించారు.దామోదర్ స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి. దాదాపు 30 ఏళ్లుగా ఆయన మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా ఆయన పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు. ఆయనపై ఛత్తీస్‌గఢ్‌లో50 లక్షల రివార్డు కూడా ఉంది. తెలంగాణలోనూ 25లక్షల రివార్డు ఉంది. ఆరు నెలల క్రితమే ఆయన మావో యిస్టు పార్టీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. మావోయిస్టు యాక్షన్ టీమ్‌లకు ఆయన ఇన్‌చార్జిగానూ ఉన్నారు.